క్లుప్తంగా

బాధ్యతలు స్వీకరించిన ఎస్సైలు


శ్రీధర్

మధిర: మధిర రూరల్ ఎస్సైగా కె. శ్రీధర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ ఎస్సైగా పనిచేసిన నరేష్ ముదిగొండ పోలీస్ స్టేషన్‌కు బదిలీ కాగా ఆయన స్థానంలో ఖమ్మం టూ టౌన్‌లో పనిచేస్తున్న శ్రీధర్‌ని మధిర రూరల్ ఎస్సైగా నియమించారు. అనంతరం వైరా ఏసీపీ రెహమాన్, మధిర సీఐ ఒడ్డేపల్లి మురళిని మర్యాదపూర్వకంగా కలిశారు.

ముదిగొండ ఎస్సైగా నరేష్..


నరేష్

ముదిగొండ: ముదిగొండ ఎస్సైగా గజ్జెల నరేష్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు విధులు నిర్వర్తించిన నాగరాజు, బదిలీపై ఖమ్మం వెళ్లగా, మధిర రూరల్ నుంచి బదిలీపై నరేష్ వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిని, అక్రమ వ్యాపారాలు, దొంగతనాలపై ప్రత్యేక దృష్టి సారించి, శాంతి భద్రతల దృష్ట్యా నిఘాపెంచుతామన్నారు.

రేపటి నుండి అంకమ్మ తిరునాళ్లు

ఎర్రుపాలెం: మండలంలోని ఇనగాలి గ్రామంలో ఏప్రిల్ 2 నుంచి 6 వరకు జరగనున్న శ్రీ అంకమ్మ–మహాలక్ష్మమ్మల తిరునాళ్ల వేడుకలకు ఆలయ కమిటీ ఏర్పాట్లు పూర్తి చేసింది. ఆలయానికి రంగులు , లైటింగ్ వేసి తీర్చిదిద్దారు. వేడుకల్లో భాగంగా ఏపీ, తెలంగాణా రాష్ట్రాల స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించనున్నారు. ఈ పోటీలకు ఎంట్రీలను ఫీజు రూ.500లతో ఏప్రిల్ 1 సాయంత్రం 6 గంటల వరకు తల్లపురెడ్డి రత్నాలరెడ్డి - 99893 00676, శీలం మంగారెడ్డి -99123 23243, వేమిరెడ్డి రామిరెడ్డి 63044 75575 నంబర్లను సంప్రదించాలని కోరారు. పోటీల్లో గెలిచిన విజేతలకు ప్రథమ, ద్వితీయ బహుమతులుగా రూ.25,116, రూ. 20,116, తృతీయ, చతుర్థ, పంచమ బహుమతులుగా రూ.15,116, రూ.8,116, రూ.6,116లు అందజేస్తామన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి శంకస్థాపన

తల్లాడ: మండలంలోని మిట్టపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని నారయ్య బంజర గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి శుక్రవారం సర్పంచ్ మాగంటి కృష్ణయ్య శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుత్తికొండ అన్నమ్మ, ఎంపీటీసీ కనకయ్య, పోట్రు శ్రీనువాసరావు, ఎముక పాటి అప్పారావు, మాగంటి వెంకటేశ్వర్లు, చల్లా తిరుపతరావు, ఆదినారాయణ, కొండయ్య, కృష్ణయాదవ్, శీలం శ్రీనివాసరెడ్డి, బాణోత్ నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల ప్రారంభం

కారేపల్లి: మండల పరిధిలోని మాధారం గ్రామ పంచాయతీ గోవింద్‌తండా గ్రామంలో సీసీ రోడ్లను ఎంపీటీసీ భాగం రూపా, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఉమాశంకర్‌లు ప్రారంభించారు. వైఎస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సొసైటీ ఉపాధ్యక్షుడు ధరావత్ మంగీలాల్, భాగం నాగేశ్వరరావు, ఆత్మకమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య, అజ్మీర వీరన్న, దిశ కమిటీ డైరెక్టర్ బాణోతు కుమార్, రోశయ్య, ఉపేందర్ యాదవ్, కోటి పాల్గొన్నారు.

ఆయుర్వేద వైద్య శిబిరం

ఎర్రుపాలెం: మండలంలోని నర్సింహాపురంలో శుక్రవారం బనిగండ్లపాడు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పలు వ్యాధులతో బాధపడుతున్న వారికి డాక్టర్ వెంకట్‌లాల్ వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. సర్పంచ్ బొక్కా అరుణ, సెక్రటరీ ప్రశాంతి, ఫార్మాసిస్టు శ్రీనివాసరావు, ఆశ కార్యకర్తలు రోహిణి, పార్వతి, అంగన్‌వాడీ టీచర్ రోషన్ ఆరా, సిబ్బంది సాయిబాబా తదితరులున్నారు.

ఆత్మరక్షణకు కరాటే దోహదం..

సత్తుపల్లిటౌన్: ప్రతీ ఒక్కరు ఆత్మరక్షణ కోసం కరాటే నేర్చుకోవాలని, ఆత్మరక్షణకు కరాటే దోహదపడుతుందని గంగారం 15వ ప్రత్యేక పోలీస్ బెటాలియన్ కమాండెంట్ జమీల్‌పాషా అన్నారు. కరాటే నేషనల్ రిఫరీ వి.పిచ్చయ్య ఆధ్వర్యంలో సత్తుపల్లి విశ్వశాంతి విద్యాలయంలో శుక్రవారం కరాటే శిక్షణ ముగిసింది. ఈ సందర్భంగా శిక్షణ పొందిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందించారు. సహాయ దళాధిపతి శ్రీనివాసరావు, పి.నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


కంటివెలుగు శిబిరం

కల్లూరురూరల్: మండల పరిధిలోని కొర్లగూడెం గ్రామంలో శుక్రవారం కంటి వెలుగు వైద్య శిబిరాన్ని ఎంపీపీ బీరవల్లి రఘు, జెడ్పీటీసీ కట్టా అజయ్‌కుమార్, సర్పంచ్ బైరెడ్డి నరసింహారెడ్డిలు ప్రారంభించారు. డాక్టర్ ఉమామహేశ్వరరావు, క్యాంప్ కోఆర్డినేటర్ జి రామారావు, ఆప్తోమెట్రిస్ట్ వాణి, డేటా ఎంట్రీ ఆపరేటర్ రాజేష్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, ఏఎన్ఎంలు సీహెచ్ అనిత, సుశీల ఉన్నారు.

అడుగడుగునా గుంతలే..!

- పూర్తిగా ధ్వంసమైన బీటీ రోడ్లు
- మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు కరువు
- ఇబ్బంది పడుతున్న వాహనదారులు


పెద్దమండవ ప్రధాన రోడ్డు పరిస్థితి ఇదీ..


గుంతలమయంగా మారిన వల్లాపురం ప్రధాన బీటీ రహదారి

ముదిగొండ: మండలంలోని పలు బీటీరోడ్లపై అడుగడుగునా గుంతలు పడటంతో పూర్తిగా ధ్వంసమయ్యాయి. మండల కేంద్రం నుంచి న్యూలక్ష్మీపురం వెళ్లే బీటీ ప్రధాన ఆర్‌అండ్‌బీ రోడ్డు అడుగుకో గుంత దర్శనమిస్తోంది. మండలంలోని బాణాపురం–పెద్దమండవ, వనంవారి కిష్టాపురం–వల్లాపురం, ఖానాపురం– పండ్రేగుపల్లి, పమ్మి– చిరుమర్రి బీటీ రోడ్ల పరిస్థితి కూడా ఇదే. ఈ రహదారిలో భారీ వాహనాలు, లారీలు, ట్రాక్టర్లు తిరగడంతో రోడ్లు దెబ్బతిన్నాయి. దీంతో ద్వి చక్రవాహనదారులు ఆ గుంతల్లో పడి క్షతగాత్రులవుతున్నారు. నిత్యం రాకపోకలు సాగించే వాహనదారులు, బస్సుల్లో ప్రయాణికులు గుంతల్లో కుదింపులకు నానా ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు కనీస మరమ్మతులు కూడా చేపట్టకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. ప్రధాన మలుపుల వద్ద కనీస హెచ్చరిక బోర్డులు అమర్చకపోవడంతో రాత్రి వేళల్లో ప్రమాదాలు జరుగుతున్నాయి. నేషనల్ హైవే పనులు జరుగుతున్న నేపథ్యంలో రోడ్లన్నీ చాలా వరకు గుంతలతో దర్శనమిస్తున్నాయి. వెంకటాపురం–గోకినేపల్లి ప్రధాన ఖమ్మం–కోదాడ రహదారిపై పెద్ద పెద్ద స్పీడ్ బ్రేకర్లు పెట్టి వాటికి ఎలాంటి రేడియం స్టిక్కలు, హెచ్చరిక బోర్డులు పెట్టకపోవడంతో ఆ రహదారిలో నిత్యం పలు వాహనాలు ఢీకొంటున్నాయి. పలు ద్విచక్రవాహనదారులు కింద పడి క్షతగాత్రులయిన వారు చాలా మంది ఉన్నారు. ఇటీవల గోకినేపల్లికి చెందిన వరకు స్పీడ్ బ్రేకర్ వద్ద ద్వి చక్రవాహనంపై నుంచి పడి దెబ్బలు తగిలి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. హెచ్చరిక బోర్డులు పెట్టి రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూడాలని, రోడ్లు మెరుగుపరిచి రాకపోకలు సజావుగా సాగేలా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

రోడ్డు గుంతలమయంగా మారింది



రోజు ఖమ్మం, ముదిగొండ వెళ్లే క్రమంలో వల్లాపురం నుంచి ముదిగొండ వరకు అడుగడుగున గుంతలతో ఇబ్బందులు పడుతున్నాం. ఏమాత్రం ఆదమరిచినా గుంతలలో పడి దెబ్బలు తగులుతున్నాయి. అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదు. రోడ్లు మరమ్మతులు చేయించాలి. ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు.

– తాటికొండ విజయ, ఎంపీటీసీ, వల్లాపురం

అధికారులు స్పందించాలి



ప్రధాన ఆర్‌అండ్‌బీ రోడ్డు పూర్తిగా ధ్వంసం అయింది. దీనిని ఎవరూ పట్టించుకోవడంలేదు. ప్రజలు రోజు ఇబ్బందులు పడకుండా వెంటనే రోడ్లకు మరమ్మతులు చేయించాలి. స్పీడ్ బ్రేకర్‌ల వద్ద జీబ్రా గుర్తులు, రేడియం స్టిక్కర్లు అమర్చాలి. ప్రమాదాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.

– మీగడ శ్రీనివాస్‌యాదవ్, గోకినేపల్లి

విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ


ముదిగొండ: నగదు పురస్కారం, జ్ఞాపిక అందజేస్తున్న ఎంపీపీ హరిప్రసాద్


వైరారూరల్: పరీక్ష సామగ్రి అందజేత


ఎర్రుపాలెం: బనిగండ్లపాడులో..

వైరారూరల్: మండలంలోని అష్టగుర్తి జెడ్పీహెచ్ఎస్‌లోని పదో తరగతి విద్యార్థులకు శుక్రవారం సువిధ ట్రస్ట్ ఆధ్వర్యంలో పరీక్ష సామగ్రిని పంపిణీ చేశారు. పాలడుగు జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు ఎంఈఓ కొత్తపల్లి వెంకటేశ్వర్లు హాల్ టికెట్లు, గన్నవరం జెడ్పీహెచ్ఎస్ జిల్లా అకాడమిక్ మోనిటరింగ్ అధికారి రవికుమార్ జామెంట్రీ బాక్సులను అందించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచులు ఇటుకల మురళి, శీలం రమాదేవి, వేమిరెడ్డి విజయలక్ష్మీ, హెచ్ఎం కూరకుల సైదయ, సువిధ ట్రస్టు బాధ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎర్రుపాలెం: మండలంలోని బనిగండ్లపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు ఎస్‌జెకెఎం జూనియర్ కళాశాల డైరెక్టర్ దండెం సత్యనారాయణరెడ్డి ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. హెచ్ఎం సంధ్యారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముదిగొండ: మండలంలోని మాధాపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు శుక్రవారం నగదు పురస్కారాలను ఎంపీపీ సామినేని హరిప్రసాద్, సర్పంచ్ యరబోలు వేణుగోపాల్‌రెడ్డి అందజేశారు. పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో చైర్మన్ పరిశ పుల్లయ్య మోమెంటోలు, పదో తరగతి విద్యార్థులకు నగదు పురస్కారం అందజేశారు. సర్పంచ్ వేణుగోపాల్ రెడ్డి, ఎంపీటీసీ యరబోలు పిచ్చెమ్మ, ఎస్ఎంసీ చైర్మన్ ఎం.నరసింహారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వినయ్‌కుమార్, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, జానకిరాములు, గౌస్, రాంమోహన్ రావు, శ్రీదేవి, రమేష్ పాల్గొన్నారు.

ప్రోత్సాహకాలు అందిస్తాం..


ప్యాడ్లు, పెన్నులు అందజేస్తున్న శ్రీనివాస్

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి నియోజకవర్గంలోని బీసీ హాస్టళ్లలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు పబ్లిక్ పరీక్షల్లో 10/10 సాధిస్తే రూ.10 వేలు ప్రోత్సాహక బహుమతిగా ఇవ్వనున్నట్లు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం సత్తుపల్లిలోని బీసీ హాస్టల్‌లోని విద్యార్థులకు సంఘం పట్టణాధ్యక్షుడు చిల్లపల్లి మాధవరావుతో కలిసి విద్యార్థులకు పరీక్షలకు అవసరమైన ప్యాడ్లు, పెన్నులు అందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు దుస్సా వెంకటేశ్వర్లు, మండలాధ్యక్షుడు పామర్తి నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి గుడిదా రామకృష్ణ, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి తినవలి రంగారావు, నాగభూషణం, కోటా సత్యనారాయణ, సాయిశేషు, తిరుమలరావు, రాయల కోటేశ్వరరావు, యువజన, నాయకులు పాల్గొన్నారు.

పట్టాభిషిక్తుడైన రామయ్య..


మధిర: పట్టాభిషేకం నిర్వహిస్తున్న అర్చకులు


ముదిగొండ: ముత్తారంలో..


సత్తుపల్లిరూరల్: రేజర్ల రామాలయంలో..

మధిర: మధిర పట్టణంలోని ఆలయంలో శ్రీ సీతారామచంద్రస్వామికి పట్టాభిషేక మహోత్సవాన్ని ఆలయ కమిటీ సభ్యులు శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ పల్లపోతు ప్రసాదరావు, చలువాది కృష్ణమూర్తి, నర్సింహారావు దంపతులు, ఆలయ ఇన్‌స్పెక్టర్ సమత, ఈఓ విజయశ్రీ, భక్తులు మాధవరపు నాగేశ్వరరావు, పుల్లఖండం సత్యనారాయణమూర్తి, రంగారావు, సముద్రాల లక్ష్మీపతి, కపిలవాయి జగన్మోహన్‌రావు, తుమ్మలపుడి కృష్ణమూర్తి, కాలం వీరభద్రరావు, వెంకటనారాయణ, లక్ష్మణరావు, నర్సింహారావు, పంతంగి శేషగిరి, సతీష్, పాల్గొన్నారు.

ముదిగొండ: మండలంలోని ముత్తారం శ్రీసీతారాచంద్రస్వామి దేవాయలంలో కల్యాణ మండపంలో బొర్రా వాసుదేవాచార్యులు, శ్రీనివాసచార్యుల అర్చక బృందంచే శ్రీ రాముని పుష్కర పట్టాభిషేకం ఘనంగా నిర్వహించారు. అర్చకులు పూజా కార్యక్రమాలను చేయించారు. సీతారామచంద్రస్వామి దేవస్థాన చైర్‌పర్సన్ వనం ఇందిర, ఈఓ నారాయణచార్యులు పాల్గొన్నారు.

సత్తుపల్లిరూరల్: రేజర్లలోని శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో ప్రముఖ ప్రవచన కర్త ఎన్‌సిహెచ్ రామకృష్ణమాచార్య ఆధ్వర్యంలో యజ్ఞ ఆచార్యులు పి.తిరుమలాచార్య స్వామి నేతృత్వంలో సీతారామ చంద్రస్వామి పట్టాభిషేకం అంగరంగవైభంగా జరిగింది. బొల్లారెడ్డి సత్యనారాయణరెడ్డి, వసంత లక్ష్మి, పుల్లారెడ్డి, నర్సింహారెడ్డి, శ్రీనివాసరెడ్డి, చెన్నారెడ్డి, బాలకృష్ణారెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

జర్మియాబాబుకు పలువురి నివాళి


జర్మియాబాబు మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సండ్ర, తదితరులు

కల్లూరు: ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షుడు గొడిపేరు జర్మియాబాబు గురువారం మృతి చెందగా, ఆయన అంత్యక్రియలు శుక్రవారం ముగిశాయి. ఈ సందర్భంగా సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, ఏపీ మాజీ మంత్రి కొత్తపల్లి జవహర్‌లాల్, తిరువూరు మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాస్‌తో పాటు విజయవాడకు చెందిన నల్లగట్ల సుధారాణి తదితరులు జర్మియాబాబు మృతదేహం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్మియాబాబు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలతో ఎప్పటికీ నిలిచిఉంటారని తెలిపారు. ఎంపీపీ బీరవల్లి రఘు, జెడ్పీటీసీ కట్టా అజయ్‌కుమార్, నాయకులు లక్కినేని రఘు, బోబోలు లక్ష్మణరావు, క్రైస్తవ సంఘాల బాధ్యులు పి.ఎనోష్‌కుమార్, సుదర్శనం, గుర్రాల సత్యానందం, కరుణాకర్, సంజీవరావు, ధర్మాశి బాలరాజు, కిరణ్‌కుమార్, నిర్మల్‌కుమార్, సంజీవరావు, దాసరి డేవిడ్‌రాజు తదితరులు కూడా జర్మియాబాబు మృతదేహం వద్ద నివాళులర్పించారు.

సీపీఆర్‌పై శిక్షణ


శిక్షణను ప్రారంభిస్తున్న సీతారాములు

వైరా: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన లైఫ్ సేవింగ్, సీపీఆర్, ఏఈడీపై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమంలో భాగంగా వైరాలోని రైతువేదిక భవనంలో శనివారం నిర్వహించారు. ఈ శిబిరాన్ని మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు ప్రారంభించారు. అనంతరం డాక్టర్ టి.ఉదయలక్ష్మి, డాక్టర్ బాలకృష్ణలు సీపీఆర్‌పై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 14 వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ డి.కోటయ్య, హెల్త్ సిబ్బంది, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుప్రమాదంలో ఇద్దరికి గాయాలు

వైరారూరల్: ద్విచక్రవాహనంపై వెళ్తున్న వారు ఎదురుగా వచ్చిన లారీని ఢీకొట్టగా ఇద్దరికి గాయాలయ్యాయి. పోలీసులు కథనం మేరకు.. మండలంలోని గొల్లపూడికి చెందిన వాంకుడోతు మహేష్ ఇంటర్ ఒకేషనల్ కోర్సు పరీక్ష రాసేందుకు తన మిత్రుడు విష్ణువర్ధన్‌తో కలిసి శుక్రవారం ద్విచక్ర వాహనంపై ఉదయం వైరా బయలుదేరాడు. ఈక్రమంలో లారీని ఓవర్‌టేక్ చేసే క్రమంలో ఎదురుగా వచ్చే ఇంకో లారీని ఢీకొట్టారు. ఘటనలో మహేష్, విష్ణువర్ధన్‌కు గాయాలు కాగా 108లో ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనలో మహేష్ పరీక్షకు హాజరుకాలేకపోయాడు.

అన్ని రంగాల్లో గ్రామాల అభివృద్ధి


పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సండ్ర

వేంసూరు: రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని, ఏ ఊళ్లో చూసినా ప్రగతి పరుగులు పెడుతుందని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని భరణిపాడులో రూ.25 లక్షలతో నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన సీసీ రోడ్లు ప్రారంభించారు. రూ.14 లక్షలతో భరణిపాడు పాఠశాలలో మన ఊరు–మన బడికార్యక్రమంలో పూర్తి చేసిన పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వం పాఠశాలలను తీర్చిదిద్దడమే కాకుండా నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మందపాటి సునీత వెంకటరెడ్డి, హెచ్ఎం రత్నరాజు, మందపాటి మహేశ్వరరెడ్డి, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన సేవలు అందించాలి

కల్లూరు: కల్లూరు పట్టణంలో ఎస్‌బీఐ బ్యాంక్ పక్కన శ్రీ ఆరోగ్య ఆస్పత్రిని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు మెరుగైన సేవలు అందించాలని ఆస్పత్రి నిర్వాహకులు ఎం కిరణ్, షేక్ జానిలను సూచించారు. ఆస్పత్రి మేనేజ్‌మెంట్ అందచేసిన జర్నలిస్టులకు హెల్త్ కార్డులను అందజేశారు. టీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.సుదర్శనం, వైద్యులు డాక్టర్ మహ్మద్ ఇషాక్ అహ్మద్, ఎంపీపీ బీరవల్లి రఘు, జెడ్పీటీసీ కట్టా అజయ్‌కుమార్, జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు ఎండి.ఇస్మాయిల్, కాటమనేని వెంకటేశ్వరరావు, రావి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుపరచాలి


మాట్లాడుతున్న వెంకటరాజు

పెనుబల్లి : సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేస్తూ గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుపరచాలని ఏపీడీ పి.వెంకటరాజు సూచించారు. మండల పరిధిలోని 33 గ్రామ పంచాయతీల సర్పంచ్‌లకు, పంచాయతీ కార్యదర్శులకు, ఉపాధిహామీ టెక్నికల్ అసిస్టెంట్లకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు, ఐకేపీ సిబ్బందికి స్వచ్ఛ భారత్ మిషన్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. వర్షాకాలం నీటి నిల్వకు ఇంకుడు గుంతలు ప్రోత్సహించాలని, మరుగుదొడ్లకు రెండో సెప్టింక్ ట్యాంక్ నిర్మించేలా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లక్కినేని అలేఖ్య, ఎంపీడీఓ కావూరి మహాలక్ష్మి, జెడ్పీటీసీ చెక్కిలాల మోహన్‌రావు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

ముదిగొండ: పదో తరగతి విద్యార్థులు ప్రతీ ఒక్కరు ఉత్తమ ఫలితాలకు కృషి చేయాలని ముదిగొండ జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట్రామిరెడ్డి సూచించారు. పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ తరుపున పదో తరగతిలో చదువుతున్న 65 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు.

పాఠశాల వార్షికోత్సవం


మాట్లాడుతున్న సీఐ మురళి

మధిర: మధిరలోని సీపీఎస్ పాఠశాల వార్షికోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు సీఐ మురళి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. అలాగే పదవ తరగతి విద్యార్థులకు పూర్తి పరీక్షల సామగ్రిని మున్సిపల్ చైర్‌పర్సన్ లత, కమిషనర్ రమాదేవి, ఏఎంఓ రవికుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ రాఘవులు, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

హక్కులను కాలరాస్తూ..

పెనుబల్లి : దేశంలో కార్మికుల, రైతుల హక్కులను మోదీ ప్రభుత్వం కాలరాస్తుందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు ఆరోపించారు. శుక్రవారం వియంబంజర్ రింగ్ సెంటర్‌లో కార్మిక సంఘాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అంటగడుతున్నారని, దీంతో దేశ సంపద కొద్ది మంది చేతుల్లోకి పోతుందన్నారు. ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు తుమ్మ విష్ణు, రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విఠల్‌రావు, చలమాల నరసింహారావు, గాయం తిరుపతిరావు, మిద్దె స్వామి, అన్నపురెడ్డిపల్లి లక్ష్మయ్య, చీపి వెంకటేశ్వరరావు, తాండ్ర రాజేశ్వరరావు పాల్గొన్నారు.

మొక్కజొన్న పరిశీలన


మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న అధికారులు

చింతకాని: మండల పరిధిలోని కోమట్లగూడెం గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న మొక్కజొన్న పంటను అధికారులు శుక్రవారం పరిశీలించారు. పంట నష్టంపై రైతుల్ని అడిగి తెలుసుకున్నారు. మొక్కజొన్న పంట దెబ్బతిన్న ప్రతి రైతుకు ఎకరానికి రూ. 10 వేల ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం అందజేస్తుందన్నారు. సర్వే అధికారులకు రైతులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళితబంధు ప్రత్యేకాధికారి శ్రీరామ్, ఎంపీడీఓ శ్రీనివాసరావు, మండల వ్యవసాయాధికారి పల్లెల నాగయ్య, వ్యవసాయ విస్తర్ణాధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ


ఆలయంలో అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్

చింతకాని: మండల కేంద్రంలోని ఎమ్మార్వో కాలనీలో నూతనంగా నిర్మించిన ఆలయంలో శ్రీ ఆంజనేయస్వామి విగ్రహం, ధ్వజస్తంభాన్ని వేదపండితులు కేతముక్కల సురేష్ శర్మ ఆధ్వర్యంలో శుక్రవారం అత్యంత వైభవంగా ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా పలు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ(లాఅండ్ ఆర్డర్) సుభాష్ చంద్రబోస్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ఫణిహారం శ్రీనివాసాచార్యులు, గోపికృష్ణమాచార్యులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంతో వ్యాధి నిరోధక శక్తి

మధిర/తల్లాడ/ఏన్కూరు/సత్తుపల్లిటౌన్: పోషకాహారంతో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని పలువురు అన్నారు. శుక్రవారం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ వారోత్సవాల్లో పౌష్టికాహారం, చిరుధాన్యాలు, యోగా వల్ల కలిగే ఉపయోగాలను వివరించారు. పోషకాహారాలు, చిరుధాన్యాలను ప్రదర్శనగా ఉంచారు. ఈ సందర్భంగా సామూహిక సీమంతం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఐసీడీఎస్ సిబ్బంది, అంగన్‌వాడీలు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


మధిర: చిరుధాన్యాల ప్రదర్శన


తల్లాడ: మల్లవరంలో..


ఏన్కూరు: లచ్చగూడెం రైతువేదికలో పోషకాహారం ప్రదర్శన


సత్తుపల్లిటౌన్: పోషక వంటకాలు, చిరుధాన్యాల ప్రదర్శనను ప్రారంభిస్తున్న ఎంపీపీ హైమావతి